ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
గురువారం, 05 డిసెంబర్ 2024



## సిఎంఆర్ ను నూరు శాతం పూర్తి చేయడం అభినందనియం

- ధాన్యం సేకరణలో అన్ని జాగ్రత్త చర్యలు
- రైస్ మిల్లులను 15 రోజులకు ఒకసారి తనిఖీ చేయాలి
- రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహన్

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నల్గొండ జిల్లాలో ఖరీఫ్ 2023 - 24 సీఎంఆర్ ను సకాలంలో నూటికి నూరు శాతం పూర్తి చేయడం అలాగే రబి సిఎంఆర్ ను 82 శాతం పూర్తి చేయడం, అంతేకాక 2024-25 ధాన్యం సేకరణను ఏలాంటి ఇబ్బందులు లేకుండా సేకరించినందుకుగాను రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహన్

నల్గొండ జిల్లా పౌరుసరఫరాల అధికారులను అభినందించారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల పౌరసరఫరాల అధికారులతో 2023 - 24 ఖరీఫ్, రబి సీఎంఆర్, దాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2023 -24 కు సంబంధించి సీఎంఆర్ డెలివరీని 15 రోజుల్లో పూర్తి చేయాలని పౌరసరఫరాల మిగతా 2లో..





# ఈనెల 7న దామరచర్లకు సీఎం రాక

## యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో యూనిట్ ప్రారంభించనున్న సీఎం

## ముమ్మర ఏర్పాట్లలో అధికారులు

మిర్యాలగూడ, డిసెంబర్ 04,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టు 2వ,యూనిట్ ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 7న విచ్చేయనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) తెలిపారు. నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 4,000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణ కార్యక్రమాలు జరుపుకుంటున్న వై టి పి ఎస్ లో ఇప్పటికే రెండు యూనిట్లు మిగతా 2లో..



# హుజూర్నగర్ ,కోదాడ నియోజకవర్గాలలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

కోదాడ టౌన్, డిసెంబర్ 4( ప్రజా జ్యోతి):
హుజూర్నగర్ ,కోదాడ నియోజకవర్గ లలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందాం ఏ ప్రదీప్ కుమార్ నేతృత్వంలో బుధవారం సందర్శించారు. కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి, హుజూర్నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ ,చౌటపల్లి ,మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించారు. హుజూర్నగర్ నందు బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు ,మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సభ్యులకు వివరించారు. బూరుగడ్డ లోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని మిగతా 3లో..

# 7న నల్గొండ జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

- ముఖ్యమంత్రి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నాం
- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- అధికారులకు పలు సూచనలు
- వివిపిలకు ఏర్పాట్లు, హెలిప్యాడ్ తదితర అంశాల పరిశీలన

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం రానున్నం దున రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా 2లో..



## వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం

-కేంద్రానికి పూర్తి నివేదికను సమర్పిస్తాం
-నిపుణుల బృందం ఏ. ప్రదీప్ కుమార్

2 లో

## నడిగూడెం గురుకులను సందర్శించిన జాతీయ విపత్తుల కమిటీ ..

నడిగూడెం ,డిసెంబర్ 4, ప్రజా జ్యోతి,:
స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం జాతీయ విపత్తుల కమిటీ సందర్శించింది. మిగతా 2లో..



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చొరవతో జిల్లాకు రెండు కొత్త కళాశాలలు

**కనగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలు మంజూరు**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నల్లగొండ జిల్లాలోని తిప్పర్తి, కనగల్ మండలాలకు ప్రభుత్వం జూనియర్ కళాశాలలను మంజూరు చేసింది. తిప్పర్తి, కనగల్ మండలాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పలుమార్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని ఈ రెండు మండలాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేయించారు.

# ఈనెల 7న దామరచర్లకు సీఎం రాక



మొదటిపేజీ తరువాయి..

పూర్తి కాగా, మరో మూడు యూనిట్లు వచ్చే ఏడాది మేనాటికి పూర్తి చేసేందుకు అధికారులు వేగవంతంగా పనులు జరిపిస్తున్నారు. ప్రారంభమైన రెండు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం చేసి జాతికి అంకితం చేసేందుకు ముఖ్యమంత్రి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు, ప్లాంట్ అధికారులతో కలిసి యాదాద్రి పవర్ ప్లాంట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ప్లాంటులో ప్రారంభోత్సవ స్థూపం ఏర్పాటు, హెలిపాడ్ల నిర్మాణం, పర్యటనలో అనుసరించాల్సిన విధానాలపై అధికారులతో చర్చించారు. ఆయన వెంట జెన్కో,బిహెచ్ఇఎల్ అధికారులు ఉన్నారు.





# 7న నల్గొండ జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

మొదటిపేజీ తరువాయి..

రాక ఏర్పాట్ల విషయమై ముందుగా ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, రెవిన్యూ, పోలీస్,ఇరిగేషన్,తదితర అధికారులతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే ప్రదేశాలు, అక్కడ చేయవలసిన ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు, తదితరు అంశాలపై చర్చించారు. తర్వాత నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలకు వెళ్లి వైద్య కళాశాల ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లు, విద్యార్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి, వైట్ కోట్ వేరింగ్ సెర్మనీ ఏర్పాట్లపై తగు సూచనలు జారీ చేశారు. అనంతరం స్థానిక రైతుబజార్ వద్ద శంకుస్థాపన చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం, మున్సిపల్ అభివృద్ధి పనుల శంకుస్థాపన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లు, డయాస్, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు, విఐపిలకు ఏర్పాట్లు, హెలిప్యాడ్ తదితర అంశాలను పరిశీలించారు.

ఆ తర్వాత ఉదయ సముద్రం ఎత్తిపోతల కింద బ్రాహ్మణ వెల్లెముల రిజర్వాయర్లోకి డెలివరీ ఛానెల్ ద్వారా నీరు వదిలెందుకు చేసిన ఏర్పాట్లు, హెలిప్యాడ్, పైలాన్ ను, అలాగే డెలివరీ ఛానల్ ద్వారా రిజర్వాయర్ లోకి వచ్చే నీటి ప్రదేశాన్ని పరిశీలించారు. అక్కడే మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి,ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఈనెల 7న జిల్లాకు రానున్నారని తెలిపారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రాహ్మణ వెల్లేముల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద బ్రాహ్మణ వెల్లెముల డెలివరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం దామరచర్ల మండలం వై టి పి ఎస్ యూనిట్ 2 ను ప్రారంభించనున్నారని, అలాగే మెడికల్ కళాశాల ప్రారంభం, నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, మున్సిపాలిటీ లో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి అవసరమైన ముందస్తు సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అన్ని శాఖల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రాక కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

- **ఏడవ తేదీని మధ్యాహ్నం 12 గంటలకు...**

రాష్ట్ర ముఖ్యమంత్రి 7 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్ ద్వారా బ్రాహ్మణ వెల్లేముల చేరుకుంటారని, ఆక్కడ కార్యక్రమం ముగిసిన తర్వాత వైటిపిఎస్ వెళతారని,ఆ తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం,ఇతర కార్యక్రమాలకు శంకుస్థాపన, ఎన్జి కళాశాల మైదానములో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఇందుకుగాను నల్గొండ జిల్లా పోలీస్ సిబ్బందిని, అధికారులను ఆయా కార్యక్రమాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నూటికి నూరు శాతం బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఇరిగేషన్ సిఈ అజయ్ కుమార్,ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు,నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, రెవెన్యూ ,పోలీస్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## సిఎంఆర్ ను నూరు శాతం పూర్తి చేయడం అభినందనియం

మొదటిపేజీ తరువాయి..

అధికారులను ఆదేశించారు. 2024 -25 ఖరీఫ్ కు సంబంధించి ధాన్యం సేకరణ లో అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది రైస్ మిల్లులను 15 రోజులకు ఒకసారి తనిఖీ చేయాలని, ప్రత్యేకించి ప్రైవేటు ధాన్యం కొనుగోలుదారులు, మిల్లర్స్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## నడిగూడెం గురుకులను సందర్శించిన జాతీయ విపత్తుల కమిటీ ..

మొదటిపేజీ తరువాయి..

పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ప్రిన్సిపాల్ సిహెచ్. అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను పరిశీలించిన అనంతరం సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాతీయ విపత్తుల కమిటీ సభ్యులు ప్రసన్నకుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లత, సభ్యులు విద్యాసాగర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం

### -కేంద్రానికి పూర్తి నివేదికను సమర్పిస్తాం

### -నిపుణుల బృందం ఏ. ప్రదీప్ కుమార్

హుజూర్ నగర్ డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి) వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను గుర్తించి వాటి కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. సెప్టెంబర్ లలో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు ,ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాల గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు ,ప్రాణా నష్టం, ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బృందానికి వివరించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్ ,హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర





పూర్తి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని నిపుణుల బృందం ఏ. ప్రదీప్ కుమార్ అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృంధం ఏ.ప్రదీప్ కుమార్ నేతృత్వంలో బుధవారం సందర్శించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ ,చౌటపల్లి ,మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించారు. హుజూర్నగర్ నందు బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు ,మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సభ్యులకు వివరించారు. బూరుగడ్డ లోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని సుమారు 360 ఎకరాలు వరదల వల్ల ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. ఏ నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్ కనుగొ చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య చీఫ్ సైంటిస్ట్ కె విజయకుమార్ ఈఎన్సీ ఇరిగేషన్ షేక్ ఇమామ్ పంచాయతీరాజ్ ఎస్ఎం సుభాని అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రచన అర్బన్ సెక్టార్ సభ్యులు శాఖల వారీగా కోదాడ హుజూర్నగర్ లో పర్యటించారు ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈ సీతారామయ్య ఆర్డీవో కోదాడ సూర్యనారాయణ ఆర్డిఓ హుజూర్నగర్ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ హుజూర్నగర్ శ్రీనివాస్ రెడ్డి ఇరిగేషన్ డి ఈ రామకిషోర్ ఆర్ అండ్ బి డి పవన్ తాసిల్దార్ పద్మ హుజూర్ నగర్ తాసిల్దార్ కే. నాగేందర్ స్వామి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## గానుగబండ వాసి నాగరాజు ప్రభుత్వ డాక్టర్ గా ఎంపిక

తుంగతుర్తి, డిసెంబర్ 4, (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన ఎనగందుల నాగరాజు ఇటీవల ప్రకటించిన డాక్టర్ పోస్టుల్లో డాక్టర్ పోస్టుకు ఎంపికయ్యాడు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాదులో నియామక పత్రం అందుకున్నాడు. ఈయన ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి పాఠశాలలో 8 నుండి 10వ తరగతి వరకు మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ విద్య సర్వేల్లో చదివాడు.



అనంతరం ఎంసెట్ వ్రాసి మంచిర్యాకుతో మేడ్చల్ లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో ఎంబిబిఎస్ పూర్తి చేశాడు. అనంతరం కాంట్రాక్ట్ డాక్టర్గా విధులు నిర్వహిస్తూ నూతనకల్లు. ఏరియా ఆసుపత్రి తో పాటు మోతే లో పనిచేస్తున్నాడు. ప్రస్తుతం ఈయన నాగారం పీహెచ్ సి లో డాక్టర్ గా విధుల్లో చేరాడు. డాక్టర్ గా ఎంపిక కావడం పట్ల మిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## మహిళ భద్రత చట్టాలను నీరుగారుస్తున్న ప్రభుత్వాలు

### -ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర

హుజూర్ నగర్ డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)
మహిళ భద్రత చట్టాలను ప్రస్తుత ప్రభుత్వాలు నీరుగారుస్తున్నయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర అన్నారు. బుధవారం స్థానిక ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవ సెమినార్ 14 వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర




పాల్గొని మాట్లాడుతూ లాటిన్ దేశంలో 1960 లో నియంత రాపిల్ ట్రాకు పాలనకు వ్యతిరేకంగా విరాటన్ అను సోదరీమణులు ఉద్యమించిన కారణంగా ఆ మహిళను గొంతుకోసి హత్యగాయించారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా మహిళలపై అనేక దాడులు దౌర్జన్యాలు పసిపిల్లలపై వృద్ధులపై దాడులు అత్యాచారాలు వేధింపులు జరుగుతున్నాయనీ ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు ప్రతి సెకండ్ మహిళలు హింసకు గురి అవుతున్నారు ఇటీవల మహిళలపై దాడులు రోజుకు 86% గా ఎన్ సి ఆర్ బి నివేదికలే చెబుతున్నాయి భారతదేశం మహిళలకు భద్రత లేని దేశంగా ప్రపంచ దేశ జాబితాలో చేరుకుంటుందని మేధావులలో ఆందోళనగా ఉందని ఉన్నారు ప్రస్తుత ప్రభుత్వాలు భేటీ బచావో మహిళా రక్షణ అని చెబుతూ ఆచరణలో అనేక సంఘటనలో నేరస్తులకు కుమ్మకాస్తూ మహిళ భద్రత చట్టాలను నీరుగారిచే ప్రయత్నాలు చేస్తున్నాయని వారన్నారు ఇటీవల పని ప్రదేశాలలో సుప్రీంకోర్టు ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్న ప్రభుత్వాలు ఆచరణలో పెట్టటం లేదు ప్రభుత్వమే మహిళలకు రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సూర్య పెళ్లి ఝాన్సీ బుద్ధి ప్రియాంక మహిళలు రేణుక శిరీష లక్ష్మి రేష్మి శైలజ సావిత్రి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ కి... ఒకరు బలి

### ట్రాక్టర్ ను ఢీకొన్న కారు ఒకరు మృతి

మిర్యాలగూడ, డిసెంబర్ 04,( ప్రజాజ్యోతి ): నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఒకరి ఉసురు తీసింది. మిర్యాలగూడ మండలంలోని గూడూరు





సమీపంలో నార్కట్ పల్లి – అద్దంకి రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ట్రాక్టర్ ఢీకొని షేక్ నసీర్ (42 ) మృతి చెందాడు.రూరల్ ఎస్సై పిల్లి. లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని గుంటూరుకు చెందిన మృతుడు షేక్ నసీర్ వ్యాపారి. ప్రస్తుతం హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. బుధవారం తన మిత్రుడైన నాగ భైరవ వీర సీతారామరాజు తో కలిసి తన కారులో గుంటూరు వైపు వెళుతుండగా గూడూరు శివారులోని కీర్తి రైస్ మిల్ వద్ద ధీరవత్ సురేష్ అనే వ్యక్తి తన ట్రాక్టర్లను నిర్లక్ష్యంగా నడిపి, ఇలాంటి హెచ్చరిక లేకుండా సడన్ గా పక్కకు తిప్పడంతో కారు ట్రాలీని ఢీ కొని ముందు సీట్లో కూర్చున్న నసీర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆస్పత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. మృతుని అన్న నజీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తె లు ఉన్నారు.

## నాంపల్లి మండల ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షునిగా దేవేందర్ ఎన్నిక

### -ఎన్నికకు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నాంపల్లి,డిసెంబర్,04(ప్రజా జ్యోతి):
నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కార్యాలయంలో బుధవారం నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన దామెర దేవేందర్ మండల ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు .నియామక పత్రం నలగొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి అందజేశారు. ఈ నియామక పత్రానికి సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్



రెడ్డి, ఎస్సీ డిపార్ట్మెంట్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ నగరిగరి ప్రియతమ్, నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు సినియర్ నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలకు అందేలాగా చూసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెరికే ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, జిల్లాకన్వీనర్ సిర్పంగి శ్రీనివాస్, మరియు జిల్లానాయకులు కుడుతల నాగరాజు, మండల నాయకులు పెరమాండ్ల నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎట్టి పరిస్థితులలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పనీయం

రామన్నపేట డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):
హారామన్నపేట. ఎట్టి పరిస్థితుల లో అదాని అంబుజ సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్ప నియమనిహాప్రజాభిప్రా సేకరణలో ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరిగిందని. సిపిఐ పార్టీ జిల్లా సహా కార్యదర్శి కామ్రేడ్ యానాల దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రహదారిహాబంగ్లాలో జరిగిన సిపిఐ పార్టీ మండల కౌన్సిల్



సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉంటే సుమారు 12 గ్రామ పంచాయతీలకు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వెదజల్లే కాలుష్యం ప్రభావితమయ్యే అవకాశం ఉందని అన్నారుహా రామన్నపేటకు సుమారు14 కిలోమీటర్ల దూరంలో ఉన్న మూసి కాలుష్యముతో ప్రజలు సతమతమవుతున్నారని మూసికిహాతోడుగా అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే విపరీతమైన కాలుష్యంతో అనారోగ్యాలతో పాటు అనేక రకాలుగా భరించలేరన్నారు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని పూర్తిస్థాయిలో ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ప్రజా పోరాటం చేస్తుందన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. హాపార్టీ మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహ మాట్లాడుతూ. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని సౌకర్యాలు ఉన్నా రామన్నపేటని తిరిగి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని అన్నారు.హాఈ సమావేశానికి సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ అధ్యక్షత వహించగా. పట్టణ కార్యదర్శిశివరాత్రి సమ్మయ్య.సీనియర్ నాయకులు పాల్గొని మల్లయ్య. వీరమల్లహాము- ంత్తయ్య. గంగాపురం వెంకటయ్య కళ్లెం రామచంద్రం రచ్చ యాదగిరి. జగన్నాథం. పల్లె మల్లేష్. తదితరులు పాల్గొన్నారు

## హుజూర్నగర్ ,కోదాడ నియోజకవర్గాలలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

మొదటిపేజీ తరువాయి..

సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. సెప్టెంబర్ లలో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు ,ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాల



గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు ,ప్రాణా నష్టం, ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బృందానికి వివరించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్ ,హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. ఏ నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్ కనుగొ చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య చీఫ్ సైంటిస్ట్ కె విజయకుమార్ ఈఎన్సీ ఇరిగేషన్ షేక్ ఇమామ్ పంచాయతీరాజ్ ఎస్ఎం సుభాని అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రచన అర్బన్ సెక్టార్ సభ్యులు శాఖల వారీగా కోదాడ హుజూర్నగర్ లో పర్యటించారు ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈ సీతారామయ్య ఆర్టీవో కోదాడ సూర్యనారాయణ ఆర్డిఓ హుజూర్నగర్ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ హుజూర్నగర్ శ్రీనివాస్ రెడ్డి ఇరిగేషన్ డి ఈ రామకిషోర్ ఆర్ అండ్ బి డి పవన్ తాసిల్దార్ పద్మ హుజూర్నగర్ తాసిల్దార్ కే నాగేందర్ స్వామి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ వెంకటాచారి

మఠంపల్లి డిసెంబర్ 4 ప్రజా జ్యోతి :
ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఎంపీపీఎస్ మఠంపల్లి పాఠశాలలోని ఐఈఆర్సి సెంటర్ మఠంపల్లి వారి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం





జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కె. వెంకటాచారి,మఠంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మౌలానా,మఠంపల్లి స్థానిక ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు కె. కిరీటం, మఠంపల్లి ఎస్సీ కాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు బి. రాధమ్మ,సీనియర్ ఉపాధ్యాయులు నుస్రత్ జహాన్, ఐఆర్పి రంగారావు,నాగలక్ష్మి,ప్రత్యేక ఉపాధ్యాయు రాలు జోష్ణ,నీరజ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,స్కూల్ స్టాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు క్రీడలు నిర్వహించి విజేతలకు అతిధులతో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## అయ్యప్ప స్వామి పడిపూజలో ఎమ్మెల్యే వేముల వీరేశం

ప్రజా జ్యోతి (చిట్యాల డిసెంబర్ 4):

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో పొట్లపల్లి సురేష్ స్వామి ఆధ్వర్యంలో 18వ పడిపూజ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. వారి



వెంట మార్కెట్ మాజీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం శశిపాల్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమ రెడ్డి మాదా యాదగిరి చిట్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య ఏర్పుల పరమేష్ అంతటి నరసింహ తెలుసు సైదులు గంటల రవీందర్ రెడ్డి పొట్లపల్లి రవి నీలకంఠ లింగస్వామి సాగర్ల నాగరాజు గోలి గణేష్ ఓర్సు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల కు సౌండ్ సిస్టమ్ వితరణ

భువనగిరి,రూరల్ డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)

బీబీనగర్ మండలం లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో




డా. తిరునగరి రంగయ్య,పీడీజీ పుట్టినరోజు సందర్భంగా వారి సౌజన్యం తో రూ.23,000 విలువ గల,సౌండ్ బాక్స్ ను డా. ఎంంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్, న్యూ క్లబ్స్ చేతుల మీదుగా హెడ్మాస్టర్,జి.బాల్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా బుచ్చి రెడ్డి,మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలను,రోటరీ క్లబ్ ద్వారా కలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ భువనగిరి అధ్యక్షులు ఎండి. హనీఫ్ మేమన్,గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి చైర్మన్,ఇంటర్ క్లబ్ రిలేషన్స్ జోన్ 3,పక్కీర్ కొండల్ రెడ్డి,మాజి అధ్యక్షులు, బోయపల్లి,నరసింహారెడ్డి క్లబ్ సీనియర్ మెంబర్,గ్రామ పెద్దలు గూడూరు శంకర్ రెడ్డి, జి. బాల్ రెడ్డి ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భూ ప్రకంపనలు

హుజూర్ నగర్ డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)

సూర్యాపేట జిల్లా లోని పలు నియోజకవర్గాల్లో బుధవారం ఉదయం ఒక్కసారిగా భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి అందులో భాగంగా హుజూర్ నగర్, తుంగతుర్తి నియోజకవర్గలలో 3 నుండి 4 సెకన్స్ పాటు స్వల్ప భూప్రకంపనలు రావడం తో భయభ్రాంతులైన ప్రజలు ఇండ్ల లోంచి బయటికి పరుగులు తీశారు. ఉదయం 7:27 గంటలకు తెలంగాణ లో రిక్టర్ స్కేల్పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించిందనీ నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపారు.




## మీ పిల్లలాగే శ్రద్ధగా చూసుకోండి... తేడా వచ్చిందో సహించేది లేదు

- సంక్షేమ అధికారుల ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

- నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక టీం ల ఏర్పాటు

మిర్యాలగూడ, డిసెంబర్ 04,( ప్రజాజ్యోతి ):

ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతుంది... అడిగిన వెంటనే మెస్ చార్జీలు పెంచింది... మీరు కూడా విద్యార్థులను మీ సొంత పిల్లల్లాగా



భావించండి... శ్రద్ధతో వారి బాగోగులు చూడండి... నాణ్యమైన భోజనం పెట్టండి... అలా కాకుండా అశ్రద్ధతో వీధిలో పట్ల నిర్లక్ష్యం వహిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవంటూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) సంక్షేమ అధికారులను హెచ్చరించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలోపలు విభాగాల అధికారులు,వసతి గృహాల సంక్షేమఅధికారులు,గురుకులాలు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు, కస్తూర్బా బాలికల పాఠశాలల ప్రత్యేక అధికారులు, పాఠశాలల హెడ్మాస్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో కొందరు అధికారుల నిర్వాకం వలన ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. మినీ ప్రకారం శుభ్రమైన పౌష్టికాహారం అందజేయాలని, పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.



ఆయా వసతి గృహాలు,గురుకులాలలో సంక్షేమ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ఇక్కడ ఎలాంటి పొరపాట్లు జరిగినా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం పర్యవేక్షణ కొరకు పలు శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ ను కోరారు. ఆకస్మిక తనిఖీలతో సంక్షేమ అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లను రెట్టింపు చేయాలి.

సిపిఐ ధనుంజయ నాయుడు డిమాండ్

పెన్ పహాడ్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):

ఎన్నికల సందర్భంగా ఆసరా పెన్షన్లు రెట్టింపు చేస్తామని నేటి ముఖ్యమంత్రి ఎన్నికల సభలో హామీ ఇచ్చారని ముఖ్యమంత్రిగా ఎన్నికై సంవత్సరమైన ఆసరా పెన్షన్లు రెట్టింపు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బుధవారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ వృద్ధులకు ఇచ్చే □2000 రూపాయల పెన్షన్లు 4000 రూపాయలకు పెంచాలని వికలాంగులకు ఇస్తున్న 3 వేల రూపాయల పెన్షన్లు 6 వేలకు పెంచాలని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అలవిగాని వాగ్దానాలు ఇచ్చిందని వాటిని అమలు చేయలేక నేడు తలలు పట్టుకుంటున్నారని, కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని వాగ్దానం చేసి సంవత్సరం గడిచినప్పటికీ ఆ వాగ్దానం అమలు కాలేదని 18 సంవత్సరాల నిండి వివాహమైన మహిళలకు నెలకు 2500 రూపాయల నగదు ఇస్తామని రైతు భరోసా రైతు రుణమాఫీ వాగ్దానాల అమలులో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక పోవడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల కొంత వ్యతిరేకత ప్రారంభమైందని అందువల్ల రేవంత్ సర్కారు తగు జాగ్రత్తలు తీసుకొని మసలు కోవాలని ఆయన హితవు పలికారు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఇచ్చే పెన్షన్లను 25వ తారీకు వచ్చిన ఇవ్వకుండా గత ప్రభుత్వం మాదిరిగానే ఇబ్బందులపాలు చేస్తుందని ప్రజలలో ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు లబ్ధిదారుల ఇళ్లకే పెన్షన్ పంపించాలని ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని




ఆదర్శంగా తీసుకోవాలని, రేషన్ కార్డులు అవిగో ఇవిగో అంటూ కాలంవెల్లబుచ్చుతున్నారని తక్షణమే నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ చేపట్టాలని ఆయన కోరారు ఆయన వెంట బిసి హక్కుల సాధన సమితి నాయకులు తొట్ల ప్రభాకర్, ఖమ్మంపాటి రాము పాల్గొన్నారు

## తుర్కపల్లి మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ ను విజయవంతం చేయాలి

తుర్కపల్లి మండలం, డిసెంబర్ 04(ప్రజా జ్యోతి)

ఈనెల 7 నుండి 12వ తేదీ వరకు మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 ను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి కోరారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఈనెల 7 నుండి 8వ తేదీ వరకు నిర్వహించి ఇందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను 10,11,12 వ తేదీల్లో మండల స్థాయి తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ ఆవరణలో ఆడించి అందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు .ఫుట్బాల్ సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, కబడ్డీ సీనియర్స్ మెన్స్ అండ్ ఉమెన్స్, కోకో సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, వాలీబాల్ జూనియర్ బాయ్స్ గర్ల్స్ అండర్ 18 అథ్లెటిక్స్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్, ట్రై అదాలిన్ కిడ్స్, జావెలిన్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్, వయస్సు 14 నుండి 20 సంవత్సరాలు, సీనియర్ మేన్స్ అండ్ ఉమెన్స్ ఓపెన్ కేటగిరి 100 మీటర్స్, 400 మీటర్స్, లాంగ్ జంప్ షాట్ ,పుట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని తెలిపారు. **https://cmcup2024 telan-gana. govin** అని ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్ ఎంఈఓ మాలతి , ఎంపీఓ వెంకటేశ్వర్లు ,వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, రమేష్ రెడ్డి, కవిత, రామ్మోహన్ ,ధనలక్ష్మి, పాల్గొన్నారు



## నడిగూడెం గురుకులను సందర్శించిన జాతీయ విపత్తుల కమిటీ ..

నడిగూడెం ,డిసెంబర్ 4, ప్రజా జ్యోతి,: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం జాతీయ విపత్తుల కమిటీ సందర్శించింది. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని



సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ప్రిన్సిపాల్ సిహెచ్. అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను పరిశీలించిన అనంతరం సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాతీయ విపత్తుల కమిటీ సభ్యులు ప్రసన్నకుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లత, సభ్యులు విద్యాసాగర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వాడపల్లి ఆలయంలో శాస్త్రోక్తంగా రుద్ర హెూమం

దామరచర్ల,డిసెంబర్ 04,( ప్రజా జ్యోతి ): దామరచర్ల మండలంలోని సంఘమ క్షేత్రమైన వాడపల్లి



శివాలయంలో శాస్త్రోక్తంగా రుద్ర హెూమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులతో యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బి జ్యోతి తెలిపారు. దాచవరం సాంబశివరావు శర్మ, ప్రసాద్ శర్మ, తరుణ్ లు హెూమాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొందూటి సిద్దయ్య, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ పొదిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం చేసిన ఈశ్వర్ రెడ్డి

తుర్కపల్లి మండలం, డిసెంబర్ 04(ప్రజా జ్యోతి) ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన తాటికొండ మల్లయ్య చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం



సాయంత్రం మృతి చెందాడు.మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో గ్రామస్థుల సమాచారంతో తెలుసుకున్న షాషా ప్రాపర్టీ ఎం.డి ఈశ్వర్ రెడ్డి మృతుని కుటుంబానికి అంత్యక్రియల కోసం10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో బూర్గు మధుసూదన్ రెడ్డి, బూర్గు ఉపేందర్ రెడ్డి, గుజ్జుక బాలకృష్ణ, నాగాయపల్లి శివరములు,మాజీ సర్పంచ్ పల్లె కిష్టయ్య, గడ్డమీది బాలకృష్ణ, జంగా అంజి రెడ్డి, గుజ్జుక మహేష్, జంగా నరేందర్ రెడ్డి, పాలకోరు మహేందర్ రెడ్డి,గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి చేసిన అభివృద్ధిపై మాట్లాడానికి సిద్ధం

- బిఆర్ఎస్, బిజెపి నాయకులకు మంత్రి కోమటిరెడ్డి చేసిన అభివృద్ధి కళ్ళకు కనిపించడం లేదు
- కనీస రాజకీయ అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారు
- నల్లగొండలో బిజెపి ఎప్పటికీ గెలవదు
- అభివృద్ధి పనులకు, సేవా కార్యక్రమాలకు కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్స్
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి
- ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని పిలుపు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అభివృద్ధి పనులపై ఎక్కడ మాట్లాడడానికైనా సిద్ధంగా ఉన్నట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయ సమీపంలో గల మున్సిపల్ పార్కులో లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారుఅనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన అభివృద్ధి బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకుల కళ్ళకు కనిపించడం లేదని విమర్శించారు.నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఎవరు చేయలేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో రోడ్లు, ట్రాన్స్ఫార్మర్లు, మెడికల్ కళాశాల, ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, ఎంజి యూనివర్సిటీ, రైల్వే ఫ్లై ఓవర్, నల్గొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లన్నీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఆ పనులన్నీ ఇప్పుడు జరుగుతున్నాయని చెప్పారు.నియాకవర్గంతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలకు కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్ అని స్పష్టం చేశారు. కనీస రాజకీయ అవగాహన లేని, అభివృద్ధి తెలియని వారు మంత్రిని విమర్శిస్తే నాయకులం అవుతామని కలలుగంటున్నారని ఎద్దేవ చేశారు. మాస్టర్ ప్లాన్ గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.గత పది ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేశాడని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావాలంటే ఆ పార్టీ కండువా కప్పుకుంటేనే చెక్కులు వచ్చేవని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ఆపదలో ఉన్న వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే నల్గొండ నియోజకవర్గంలో సుమారు రూ.3.50 కోట్లతో వెయ్యి మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు అయ్యాయని తెలిపారు.

నల్లగొండ నియోజకవర్గంలో ఎప్పటికీ బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలవడని స్పష్టం చేశారు.కౌన్సిలర్ కే పరిమితం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు శంకుస్థాపన చేసిందని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీలో 216 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ తన సొంత నిధులతో బడులు, కళాశాలలో నిర్మించడంతో పాటు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నాడని అన్నారు.ఈనెల 7న సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ పట్టణంలో పర్యటించి కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎన్జీ కళాశాలలో బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు.ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు,పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ, తిప్పర్తి, కనగల్ మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య,పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, చింతకుంట్ల రవీందర్ రెడ్డి పలువురు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల మద్దతు కోరిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి జంగిటి కైలాసం

పెన్ పహాడ్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి): తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు, లచ్చుమల్ల వెంకన్న తో కలిసి పెన్ పహాడ్ మండల కేంద్రంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి సూర్యాపేట జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మద్దతు కోరడం జరిగింది.ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి జె.కైలాసం గారు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని



కొనసాగించి జూన్ నెలలో పదవి విరమణ చేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల ఉదాసీన వైఖరి కారణంగా గత ప్రభుత్వం హుటాహుటిన 317 జీ ఓ ని తీసుకొని వచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులను ఉమ్మడి జిల్లాలోని అన్ని జిల్లాలకు బదిలీ చేయడం జరిగింది.దీని కారణంగా ఎంతో మంది ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్థానికత కోల్పోయి పక్క జిల్లాలో ఉద్యోగం చేస్తున్నారు. వాళ్ళు పడుతున్న ఇబ్బందులని చూసి మనసు చలించి రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయడానికి మీ ముందుకు రావడం జరిగింది. దాదాపు 40 సంవత్సరాలుగా వివిధ హెూదాలలో పని చేసి అనేక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడం జరిగింది.ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న పార్టీ ప్రభుత్వం లోకి రాగానే 317 జీ ఓ ని రద్దు చేస్తామని ఎన్నికల హామీగా ఇచ్చి దీనిపై సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీ దాదాపు 8 నెలలు తర్జన భర్జనలు పడి కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్టు గత ప్రభుత్వం అమలు చేసిన భార్య భర్తల బదిలీలు, అంతర జిల్లా బదిలీలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొంటూ వెంటనే 317 ని సవరించి స్థానికత ఆధారంగా ఉద్యోగ, ఉపాధ్యాయులను బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పి ఆర్ సి కమిటీ వేసి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ నివేదిక తీసుకోక పోవడం శోచనీయం,పి ఆర్ సి నివేదిక తెప్పించుకొని అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించినట్లైతే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్,హైదరాబాద్ జిల్లా బాధ్యులు సి.హెచ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మోటారు వైర్లు, ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీ

చౌటుప్పల్, డిసెంబర్ 4( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజి గూడెంలో వ్యవసాయ పొలాల వద్ద మోటారు వైర్లు, ట్రాక్టర్ల బ్యాటరీలను మంగళ వారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు.వైర్ల చోరీల ఘటనలు చౌటుప్పల్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఎక్కువయ్యాయని రైతులు వాపోతున్నారు. పొలం దున్నకాలు, పంటకు నిరంధించే సమయంలో వైర్లు,ట్రాక్టర్ల బ్యాటరీలను చోరీకి గురికావడం రైతులు ఇబ్బంది పడుతున్నారు.అధికారులు స్పందించి చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులకు కోరుతున్నారు.



## దామరచర్ల బాలుర గురుకులంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

దామరచర్ల, డిసెంబర్ 04,( ప్రజాజ్యోతి ): దామరచర్ల మండలం కేంద్రంలోని గిరిజన బాలుర గురుకులంలో బుధవారం మిర్యాలగూడ







సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోజనశాలలో వంటలను పరిశీలించారు.స్టోర్ రూమ్ లో బియ్యం నిల్వలను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రోజు ఇదే గురుకులంలో టిఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు పరిశీలించిన నేపథ్యంలో విద్యార్థులు గ్లాసులు లేక కంచాలలో నీటిని తాగుతూ ఉండటంపై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని, పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండాలని గురుకుల సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట దామరచర్ల తహసిల్దార్ జవహర్లాల్ , పంచాయతీ కార్యదర్శి వాసుదేవ రెడ్డి, గురుకుల సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వాలు మారినా విద్యార్థుల బతుకులు మారడం లేదు

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పీఏ పల్లి శాఖ ఆధ్వర్యంలో ధర్నా

### ఉమ్మడి నల్లగొండ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్

దేవరకొండ, పీఏ పల్లి డిసెంబర్ 04(ప్రజా జ్యోతి ) గత కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో గురుకుల లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థకు గురవుతున్న విషయం తెలిందే.ఈ సందర్భంగా ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా హాస్టల్స్



కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కూడా విద్యార్థుల బతుకులు మారడం లేదని అన్నారు ఏదైతే నిన్న రాత్రి జరిగినటువంటి సంఘటన చాలా బాధాకరమని కేవలం నల్లగొండ జిల్లా నే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుట్బాల్ నాణ్యతలేని ఆహారం తింటూ ఫుడ్ పాయిజన్ తో హాస్పిటల్ బారిన పడుతున్నారని ఈ ఫుడ్ పాయిజన్ కారణంగా అనేకమంది విద్యార్థులు మరణించినప్పటికీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ రకంగా బర్ల కొట్టాలని తలపిస్తూ ప్రభుత్వ హాస్టల్స్ నిర్లక్ష్యానికి గురిచే చేయబడుతున్నప్పటికీ కూడా ప్రభుత్వానికి ఎందుకు చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు.స్వయంగా సీఎం గారే హాస్టల్స్ సందర్శించాలని అధికారులకు సూచించినప్పటికీ కూడా ఎందుకు అధికారులకు



ఇంత నిర్లక్ష్యమని మండిపడ్డారు. దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు స్పందించి దీనికి కారణమైన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని , అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే రోజులలో ఉద్యమ ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మండల కన్వీనర్ దమ్ముజు, మల్లేపల్లి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, కార్యకర్తలు అమితేష్ శివ మనీ రాహుల్ శ్రీను మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతుండ్రు

**- గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల హామీలు అమలు చేయడం ఆలస్యం అవుతుంది**

**- మేము పదేళ్లు ఓపికపట్టాం, కానీ 1 సంవత్సరానికే బిఆర్ఎస్ నాయకులు ఎగిరెగిరి పడుతున్నారు.**

**- చౌటుప్పల్ పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి సమీక్షలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

చౌటుప్పల్ డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి ) బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి మతి భ్రమించి పిచ్చి పిచ్చి గా మాట్లాడుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.



ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం చౌటుప్పల్ పురపాలక సంఘం సమగ్ర అభివృద్ధి సమీక్షలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో 15 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద 1 కోటి 50 లక్షల రుణాలను అందజేశారు.చౌటుప్పల్ పట్టణంలో ఉన్న 50 మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున రూ. 25, 50000 రూపాయల రుణ సదుపాయ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసివేయించే బాధ్యత మహిళలే తీసుకోవాలి పిలుపునిచ్చారు.
కుటుంబంలో మహిళ బలంగా ఉంటే ఆ కుటుంభం మొత్తం బాగుపడుతుందన్నారు.
మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీ పై కట్టుబడి ఉన్నామని,గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల హామీలను



అమలు చెయడం కొంత ఆలస్యం అవుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ పెద్దలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు.మేము పదేళ్లు ఓపికపట్టాం , కానీ బిఆర్ఎస్ నాయకులు 1 సంవత్సరానికే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు.చౌటుప్పల్ లో మహిళా శక్తి భవనం వేయి గజాల్లో కట్టిస్తానని ప్రకటించారు. ఆర్పీలకు జీతాలు వచ్చేలా సీఎం తో చర్చించి సకాలంలో జీతాలు వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు.మహిళా శక్తి అంటే ఆది శక్తి ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,వైస్ చైర్మన్ బత్తుల శైలం,మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకే ప్రజా పాలన

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్**

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి) : అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ప్రజా పాలన సాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు టెక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పాలన వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేకపోతే పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు దోపిడీ అరాచకాలు



రాజ్యమేలయన్నారు. ప్రజలు బిఆర్ఎస్ కు సరియైన సమాధానం చెప్పిన వారు ఇంకా తీరు మార్చుకోలేదని ఆరోపించారు. ఎందరో మంది తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన వారి కోసం నాడు ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 25 లక్షల మందికి 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేసింది అన్నారు. 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. 500 కి గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు వచ్చింది మహిళలకు బస్సు ప్రయాణం వంటి అనేక పలు పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహమ్మద్ అబ్దుల్ అజీమ్

కోదాడ టౌన్,డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):



యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో తో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా మహమ్మద్ అబ్దుల్ అజీమ్ 2800 ఓట్లతో ఘనవిజయం సాధించినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులకు, యూత్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోడుసు వీరయ్య నియామకం



నార్కట్ పల్లి డిసెంబర్ 4( ప్రజా జ్యోతి) చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్గా బెండల పహాడ్ గ్రామవాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుతొడుసు వీరయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన పెద్దలు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు. వీరయ్య నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల శివారెడ్డి

నాంపల్లి,డిసెంబర్,04(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ సన్నిధిలో గత నెల నవంబర్లో 28న అయ్యప్ప స్వాములు మాలలు ధరించినప్పటినుంచి 41రోజుల పాటు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మండలంలోని ఒంటెద్దు గూడెం గ్రామానికి చెందిన గజ్జల కృష్ణారెడ్డి- అనంతలక్ష్మి కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల శివారెడ్డి అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు పెద్దలు.. అయ్యప్ప స్వాములలో గురు స్వాములు తల్లోజు నరసింహ చారి, నాంపల్లి శ్రీనివాస్, అయ్యప్ప భక్తులు మండలంలోని వివిధ గ్రామాల నుంచి 42 మంది నిత్య అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములు ఎవరైనా అన్నదాన కార్యక్రమం స్వీకరించాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు.



## అండర్ 19 ఆసియాకప్ 2024లో టీమిండియా ఘన విజయం!

### వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్

అండర్ 19 ఆసియాకప్ 2024లో భారత్ మరో విజయాన్ని సాధించింది. యూఏఈతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో గెలిచిన భారత అండర్ 19 టీమ్.. సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. గ్రూప్-ఏలో పాకిస్థాన్, యూఏఈ, జపాన్‌తో ఉన్న భారత్.. 3 మ్యాచ్‌ల్లో రెండు గెలిచి టేబుల్ రన్నరప్‌గా సెమీఫైనల్ చేరింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(46 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ 44 ఓవర్లలో 137 పరుగులకు కుప్పకూలింది. ముహమ్మద్ రయన్(35) మినహా అంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో యుధజిత్ గుహ మూడు వికెట్లు తీయగా.. చేతన్ శర్మ, హార్దిక్ రాజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. కేపీ కార్తికేయ, ఆయుష్ మాత్రే తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 16.1 ఓవర్లలో 143 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే(51 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 67 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 6 సిక్సర్లతో అలరించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. ఈ టోర్నీ తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో ఒక్క పరుగే చేసిన ఈ చోటా సూరీడు.. జపాన్‌తో 23 పరుగులకే వెనుదిరిగాడు. మూడో మ్యాచ్‌లో మాత్రం తన అసలు సిసలు బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు.రాజస్థాన్ రాయల్స్ ఈ చోటీ సూరీడుని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాడిగా ఈ బీహార్ కుర్రాడు రికార్డ్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 19 క్రికెట్ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడిగా కూడా నిలిచాడు. శుక్రవారం జరిగే సెమీఫైనల్లో శ్రీలంకతో భారత్ తలపడనుంది. డిసెంబర్ 10న దుబాయ్ వేదికగా ఫైనల్ జరగనుంది.

## మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రోశయ్యకు ఘన నివాళులు

నల్లగొండ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)
తమిళనాడు మాజీ గవర్నర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దివంగత నేత డాక్టర్ కొ కొనిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఇతర ప్రముఖులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ,ఆయన సేవలను కొనియాడారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు కోటగిరి దైవదీనం జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్, అదనపు కార్యదర్శి నాల్ల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలు , మాట్లాడుతూ.. కొణిజేటి రోశయ్య తన జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేశారని ప్రజాసేవలోనే గడిపారని 40 సంవత్సరాలు రాజకీయాలలో ఉన్నా కూడా ఎటువంటి మచ్చ లేకుండాఅజాతశత్రువు గా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.నిష్కలంక రాజకీయ నాయకునిగా చరిత్ర సృష్టించారన్నారు. ఆశ్రిత పక్షపాతం బంధుప్రీతి లేకుండా పాలన కొనసాగించి రాజకీయాలకు వన్నెతెచ్చాడని కొనియాడారు. కేవలం తన స్వార్థం చూసుకోకుండా వైశ్య సమాజాన్ని కూడా అభివృద్ధి చేశాడని తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభను సరిచేసి క్రమశిక్షణతో గ్రామ స్థాయికి విస్తరింపజేసి పటిష్టమైన సంస్థగా రూపొందించాడని తెలిపారు ఆయన మరణం రాష్ట్ర ప్రజలతో పాటు ఆర్యవైశ్యులకు తీరనిలోటని పేర్కొన్నారు. స్వర్గీయ రోశయ్య భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన నిర్దేశించిన లక్ష్యాలు ఆశయాలు మనముందు ఉన్నాయని వాటిని అమలు చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని చెప్పారు,ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన



కార్యదర్శి సేవాదళ్ చైర్మన్ వీరెల్లి సతీష్ జిల్లా సంఘం మాజీ అధ్యక్షుడు వీరెల్లి కృష్ణయ్య మాజీ ప్రధాన కార్యదర్శి బుక్క ఈశ్వరయ్య ,తో పాటు నాయకులు రేపాల భద్రాద్రి రాములు, నాంపల్లి నరసింహ, బోనగిరి ప్రభాకర్, నల్గొండ శ్రీనివాస్ ,నల్గొండ అశోక్, నల్గొండ సంతోష్ ,వనమా రమేష్ ,కర్నాటి వెంకటేశ్వర్లు లకుమారపు శ్రీనివాస్, నల్గొండ సుమలత, తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## సిసిఐ అధికారులపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం

### తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్న సిసిఐ

### ప్రజా ప్రభుత్వంలో మహిళల అభివృద్ధికి పెద్దపీట వేశాం

సంస్థాన్ నారాయణపురం, (మునుగోడు) డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి) : తేమ పేరుతో కొంపల్లి గ్రామంలోని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పలువురు రైతులు మునుగోడులో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ కలిశారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిసిఐ అధికారుల తీరుపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కు ఫిర్యాదు చేశారు. పత్తి తూకాలు వేస్తున్న కాటాలపై అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం లో అధికారులు తేమ పేరుతో తూకాలలో కోతలు విధించడం సరి అయింది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తి ట్రాక్టర్లను వెంటవెంటనే ఖాళీ చేయాలని సూచించారు. లేదంటే కొనుగోలు కేంద్రాల అధికారులపై ప్రభుత్వం చర్యలకు వెనకాడబోధని హెచ్చరించారు .
తెలంగాణలో అనేకమంది పిల్లలు తమ ప్రాణాలు వదులుతుంటే చలించిపోయిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవాలు మునుగోడు పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగింది. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని పేద ప్రజలు మహిళలు బడుగు బలహీన వర్గాల బతుకులు బాగుపడతాయని రాష్ట్రం ఇస్తే బిఆర్ఎస్ పార్టీ ఎవరిని పట్టించుకోలేదు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలోని పార మండలాలలో 1692 మహిళా సంఘాలకు 15 కోట్ల 20 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసింది అన్నారు. 1184 మహిళా స్వయం సహాయక




సంఘాలకు 46 లక్షల 72 వేల వడ్డీ లేని రుణాలను అందించింది అని తెలిపారు. అలాగే 816 మహిళా సంఘాలకు 17 కోట్ల 32 లక్షల రూపాయల రుణాలను ప్రభుత్వం తరపున అందజేసినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని వివరించారు. మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసే వారికి ఐదు లక్షల రూపాయల రుణ సదుపాయం అందివ్వనున్నట్లు వివరించారు.

## విద్యార్థులకు దుప్పటి పంపిణీ

### ౧- స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సొంత ఖర్చులతో పంపిణీ

తిరుమలగిరి (సాగర్), డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి): మండలంలోని అన్ని ప్రభుత్వ ఎస్సీ, బీసీ, కస్తూర్బా పాఠశాలల హాస్టల్ లోని విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సొంత ఖర్చులతో దుప్పట్లను మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కంసాని చంద్రశేఖర్, జిల్లా నాయకులు గడ్డం సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు చవ్వా బ్రహ్మానందం రెడ్డి, భగవాన్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శాగం రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, చెరువు చైర్మన్ పిట్టల కృష్ణ, లాలు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, బద్రి,ముని నాయక్, అనుముల అంజి, పగడాల సైదులు యాదవ్, అక్రం,గోపి, తదితరులు పాల్గొన్నారు.





## మునగాల మండలంలో స్వల్ప భూకంపం

మునగాలడిసెంబర్ 04, (ప్రజా జ్యోతి ):
మునగాల మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బుధవారం ఉదయం 7: 25 గంటలకు మూడు సెకండ్ల పాటు భూమి కంపించింది. ఇంట్లో ఉన్న ప్రజలు భయాందోళనలతో అయోమయానికి గురై ఒక్కసారిగా బయటకు వచ్చారు. స్వల్ప భూకంపాలు సర్వసాధారణమని భూమిలో ఉన్నటువంటి పొరలు సర్దుబాటుకు గురవుతాయని, వాటిని టెక్ టానిక్స్ ప్లేట్స్ అంటారాని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మహాసభలకు విరాళం అందించిన ప్రధానోపాధ్యాయులు

నాంపల్లి,డిసెంబర్,04(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్ యుటిఎఫ్) డిసెంబర్ 28,29,30, తేదీలలో నల్లగొండ



జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర మహాసభలకు వచ్చే అతిథులకు ఆహారం అందించడానికి మండలంలోని ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మునగాల శ్రీనివాసరావు రూ. 25వేలు విరాళంగా అందజేసినట్లు టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు జింకల సత్యనారాయణ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తక్కెళ్ళపాటి సాయి.

మునగాల డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి):

మునగాల మండలం వెంకటరాంపురం గ్రామానికి చెందిన తక్కెళ్లపాటి సాయి మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎలక్షన్ ద్వారా(ఆన్లైన్ ఓటింగ్)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాయికి మునగాల మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మరియు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 7 న నల్గొండ జిల్లా పర్యటనకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

### ఎమ్మెల్యే వేముల వీరేశం

ప్రజా జ్యోతి( చిట్యాల డిసెంబర్ 4):
నల్గొండ జిల్లా లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఈ నెల 7వ తారీఖున ఖరారైంది బ్రహ్మణ వెళ్ళాంల ప్రాజెక్టు ప్రారంభం అనంతరం నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభ కు నకరేకల్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలి రావాలని బుధవారం క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన పరపతి సంఘం నాయకులు

ఆలేరు, డిసెంబర్05(ప్రజాజ్యోతి):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం రోజు ఆలేరు పట్టణంలో వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆలేరు ప్రభుత్వ దావాఖానాలో రోగులకు పండ్లు,బ్రెడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహాసభ కౌన్సిల్ మెంబర్ సముద్రాల ఐడియా శ్రీనివాస్,వాసవి పరపతి సంఘం కోశాధికారి కస్తూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, చొలేటి కనక భూషణం తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన అహ్మద్ బబ్బు

భువనగిరి, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి)
భువనగిరి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన అహ్మద్ బబ్బు కు పూల మాల వేసి శాలువాతో సత్కరించి



ఘనంగా సన్మానించిన గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన అహ్మద్ బబ్బు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ముఖ్యంగా నా ఎన్నికకు సహకరించిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి అదే విధంగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించటానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు నాయకులు,సాయి కిరణ్ జాకిర్,ఇర్ఫాన్,వడిచర్ల శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నకరికల్ యూత్ అధ్యక్షులు రఘుమా రెడ్డి

ప్రజాజ్యోతి చిట్యాల (డిసెంబర్ 4):

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు ఏనుగు రఘుమా రెడ్డి ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి యువజన కాంగ్రెస్ నకిరేకల్ అధ్యక్షులుగా ఉపాధ్యక్షులు పల్లపు చంద్రశేఖర్,పున్న అమరేందర్, జనరల్ సెక్రటరీ పెద్దింటి అనిల్ రెడ్డి విజయం సాధించారు. చిట్యాల మండల యూత్ అధ్యక్షులు దామనూరు పృథ్వి, ఉపాధ్యక్షుడు పానుగుల శివకుమార్, జనరల్ సెక్రెటరీ రామిడి శ్రవణ్ రెడ్డి లు విజయం సాధించారు.

## థామస్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

ఆలేరు డిసెంబర్04(ప్రజాజ్యోతి):
బుధవారం ఆలేరు మండలంలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన గ్రామంలో తిప్పబత్తిని థామస్ కి ముఖ్యమంత్రి సహాయనిధీ చెక్క ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మంజూరు కావడంతో ఈ చెక్కుని కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో థామస్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి, మాజీ సర్పంచ్ వంగాల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు గాజరాజుల బుచ్చి రాములు, సీనియర్ నాయకులు కాలా బల్త తండా నర్సింలు గాజరాజుల ఉపేందర్ ఆలేరు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆలేరు మండల్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అందె అఖిల్ ,నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి.

### -మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు.

మునగాల డిసెంబర్0 4 (ప్రజా జ్యోతి):-
మునగాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో మధ్యాహ్న పథకం ద్వారా విద్యార్థులకు పెట్టే ఆహారాన్ని మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మధ్యాహ్నం భోజన పథకం ద్వారా పిల్లలకు



అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించడం జరిగిందని, విద్యార్థులకు మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనాలను అందించాలని ,బియ్యంలో పురుగులు గాని, మట్టి రాళ్లు గాని లేకుండా చూసుకోవాలని, కూరగాయలు ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా తీసుకురావాలని, కిచెన్ మరియు వంట సామాగ్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు వండిన ఆహారాన్ని ముందుగా ఉపాధ్యాయులలో ఎవరో ఒకరు ప్రతిరోజు తిని పరిశీలించి న తర్వాతనే రిజిస్టర్లో నమోదు చేసి విద్యార్థులకు వడ్డించాలని, మంచినీరు సరఫరా చేయాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని వంట చేసేవారికి, ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామారావు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సైదయ్య గౌడ్, టీచర్లు మరియు మధ్యాహ్న భోజన పథకం వంట చేసేవారు పాల్గొన్నారు.

## వాడపల్లి అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ఏసీబీ సోదాల హల్చల్

దామరచర్ల, డిసెంబర్ 04,( ప్రజాజ్యోతి ): అవినీతి అధికారుల భరతం పట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా సోదాలు నిర్వహించిన ఏసీబీ ( అవినీతి నిరోధక శాఖ) అధికారులు బుధవారం తెల్లవారుజామున దామరచర్ల మండలంలోని వాడపల్లి అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. వాహనదారుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్నారంటూ ఇరువురు ప్రైవేటు వ్యక్తులను,లెక్క లోకి రాని రూ. 86,500 నగదు ను సీజ్ చేసినట్లు సమాచారం. దీంతో సరిహద్దు చెక్పోస్ట్ వద్ద కలకలం చెలరేగింది.

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన పరపతి సంఘం నాయకులు

ఆలేరు, డిసెంబర్05(ప్రజాజ్యోతి):
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం రోజు ఆలేరు పట్టణంలో వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆలేరు ప్రభుత్వ దావాఖానాలో రోగులకు పండ్లు,బ్రెడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహాసభ కౌన్సిల్ మెంబర్ సముద్రాల ఐడియా శ్రీనివాస్,వాసవి పరపతి సంఘం కోశాధికారి కస్తూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, చొలేటి కనక భూషణం తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

ఆలేరు, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి): ఈనెల 15, 16, 17వ తేదీలో చౌటుప్పల్లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో జన జాతర బహిరంగ సభ గోడపత్రికలను ఆవిష్కరించారు. బుధవారం



ఆలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ధూపాటి వెంకటేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు సుధా గాని సత్యరాజయ్య, జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, మండల కమిటీ సభ్యులు సంగి రాజు, మిట్ట శంకరయ్య, యాదగిరి, గ్యార భాస్కర్, అశోక్ తదితరులు ఉన్నారు.

## ముగిసిన సిపిఎం మహాసభలు

### 41మందితో జిల్లా కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ, డిసెంబర్ 04,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో మూడు రోజులపాటు నిర్వహించిన సిపిఎం



మహాసభలు బుధవారం ముగిశాయి. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని కోరారు. కార్యకర్తలు నిబద్ధతతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. అనంతరం 41 మందితో కూడిన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మి, పోతేనేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,తుమ్మల వీరారెడ్డి,నారి ఐలయ్య, కందాల ప్రమీల, డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా మాలోతు ప్రేమ్ కుమార్



మఠంపల్లి డిసెంబర్ 4 ప్రజా జ్యోతి మఠంపల్లి మండలం క్రింది తండా గ్రామానికి చెందిన మాలోతు ప్రేమ్ కుమార్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో ఎన్నికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మండలాల వారీగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ యువజన (యూత్) కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నుకునేందుకు నిర్వహించిన ఎన్నికల్లో పోటీపడ్డ 7 మంది లో అత్యదికంగా 171 ఓట్లు సాధించి మెజారిటీ స్థాయిలో గెలిచారు. కాంగ్రెస్ పార్టీ లో చురుకు గా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ విదేయుడుగా,పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్నాడు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రేమ్ కుమార్ అత్యధిక మెజారిటీతో గెలుపొందటం పట్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రిడియేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం అనువైన స్థలాన్ని గుర్తించాలి

**- మున్సిపల్ కమిషనర్ కు సూచించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**- చౌటుప్పల్ లో ప్రెస్ క్లబ్ కు స్థలం, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి జర్నలిస్టులు వినతి**

చౌటుప్పల్, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి ) : అక్రిడియేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి





రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కి సూచించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వర్కింగ్ జర్నలిస్టులందరు కలిసి బుధవారం చౌటుప్పల్ కు వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండవ డివిజన్ కేంద్రమైన చౌటుప్పల్ పట్టణంలో వర్కింగ్ జర్నలిస్టుల సౌకర్యార్థం ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం 5 గుంటల ప్రభుత్వ స్థలమును కేటాయించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు ఒక్కొక్కరికి 250 గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అన్ని రహదారులలో ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టుల వాహనాలకు టోల్ ఫీజు మినహాయించాలని వారు ఎమ్మెల్యే కు అందజేసిన వినతి పత్రంలో కోరారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రెస్ క్లబ్ స్థలం సమస్యను, ఇండ్ల స్థలాల సమస్యను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గతంలో తమరు హామీ ఇచ్చినట్లుగా ఎమ్మెల్యే కు మున్సిపల్ చైర్మన్ రాజు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, చౌటుప్పల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలం, అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు. జర్నలిస్టులందరికీ ఇంటి నిర్మాణం కోసం ఒక్కొక్కరికి సుమారు 200 గజాల స్థలం లేదా ఇండ్లు నిర్మించి ఇచ్చి జర్నలిస్టుల కాలనీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో, మండలంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తొలి ఏడాదే 55,143 ఉద్యోగ నియామకాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ దే

### - ఎమ్మెల్యే బిఎల్ఆర్

### - గ్రూప్ 4 ఉద్యోగుల బస్సులకు జండా ఊపి ప్రారంభం

మిర్యాలగూడ, డిసెంబర్ 04,( ప్రజాజ్యోతి ): కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కలలను సాకారం చేస్తూ ప్రభుత్వం




చేపట్టిన తొలి ఏడాదిలోనే 55,143 ఉద్యోగాల నియామకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అన్నారు. బుధవారం పట్టణంలోని రాజీవ్ గాంధీ స్టేడియం నుండి కరీంనగర్ పెద్దపల్లి ప్రాంతాలలో గ్రూప్ 4 ఉద్యోగ నియామక పత్రాలు అందుకునేందుకు ఎంపికైన అభినందనలు తెలిపారు. వారు వెళుతున్న బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి పార్టీ అని, తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించారన్నారు. తెలంగాణ సాధనలో ముఖ్యంగా నిరుద్యోగ యువత నియామకాల కోసం పోరాడారని ప్రజల ఆకాంక్షల మేరకు గత ప్రభుత్వ పుణ్యమా అని ఖజానా ఖాళీ అయినప్పటికీ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న ప్రభుత్వం ఏడాదిలోనే వేలాది ఉద్యోగ నియామకాలు చేపట్టటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు, ఎంఈఓ బాలు నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, పిడి వెంకటేశ్వర్లు యాదవ్,పలువురు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ ను నూరు శాతం పూర్తి చేయడం అభినందనియం

### ధాన్యం సేకరణలో అన్ని జాగ్రత్త చర్యలు

### రైస్ మిల్లులను 15 రోజులకు ఒకసారి తనిఖీ చేయాలి

### రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహన్

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్గొండ జిల్లాలో ఖరీఫ్ 2023 - 24 సీఎంఆర్ ను సకాలంలో నూటికి నూరు శాతం పూర్తి చేయడం అలాగే రబి సిఎంఆర్ ను 82 శాతం పూర్తి చేయడం, అంతేకాక 2024-25 ధాన్యం సేకరణను ఏలాంటి ఇబ్బందులు లేకుండా సేకరించినందుకుగాను రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహన్ నల్గొండ జిల్లా పారుసరఫరాల అధికారులను అభినందించారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల పౌరసరఫరాల అధికారులతో 2023 - 24 ఖరీఫ్, రబి సీఎంఆర్, దాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2023 -24 కు సంబంధించి సీఎంఆర్ డెలివరీని 15 రోజుల్లో పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. 2024 -25 ఖరీఫ్ కు సంబంధించి ధాన్యం సేకరణ లో అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది రైస్ మిల్లులను 15 రోజులకు ఒకసారి తనిఖీ చేయాలని, ప్రత్యేకించి ప్రైవేటు ధాన్యం కొనుగోలుదారులు, మిల్లర్స్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా శ్రవణ్ కుమార్ యాదవ్

మఠంపల్లి డిసెంబర్ 4 ప్రజా జ్యోతి

హుజూర్ నగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ బుధవారం విడుదల చేసిన ఎ. లి తా లో ఎన్నికయ్యారు.కాంగ్రెస్ పార్టీ లో చురుకు గా వ్యవహరిస్తూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీ ముఖ్య అనుచరుడు గా,పార్టీ విదేయుడుగా పని చేస్తున్నాడు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో శ్రవణ్



కుమార్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలుపొందటం పట్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా తిరుగుడు రవి



నార్కట్ పల్లి డిసెంబర్ 4( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా జిల్లాలోని అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుగుడు రవి ఎన్నికయ్యారు. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని కొండపాకని గూడెం గ్రామానికి చెందిన ఆయన స్వగృహంలో ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధికై తన వంతుగా సహాయం చేస్తూ, ప్రజల మనలను పొందాడు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఆశీస్సులతో నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపుకు సహకరించిన పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు, వివిధ గ్రామాల ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాని పత్రికా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుగుడు నగేష్ యాదవ్, కొమ్మన బోయిన మల్లేష్ యాదవ్. రవి, సతీష్, మామిడి సుధాకర్ రెడ్డి, మాడుగుల నాగేశ్వరరావు, వెంగల్ రావు, దాసరి శివరాజు యాదవ్, శివ దాసరి మల్లేష్ యాదవ్. కొమిరెల్లి నరేష్ రెడ్డి, చలపతి రెడ్డి, గుండెబోయిన మల్లేష్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కక్కడపు మహేష్ గౌడ్

హుజూర్ నగర్ డిసెంబర్ 4 : ( ప్రజా జ్యోతి)



హుజూర్ నగర్ నగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షులు గా కుక్కడపు మహేష్ గౌడ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మియోజక వర్గాల వారీగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ యువజన (యూత్) కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నుకునేందుకు నిర్వహించిన ఎన్నికల్లో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కుక్కడపు మహేష్ ఎన్నికల్లో పోటీపడ్డ 13 మంది లో అత్యదికంగా 1470 ఓట్లు సాధించి మెజారిటీ స్తాయిలో గెలిచారు. మహేష్ విద్యార్థి సంఘం నాయకుడు గా, కాంగ్రెస్ పార్టీ లో చురుకు గా వ్యవహరిస్తూ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి కీ ముఖ్య అనుచరుడు గా, పార్టీ విదేయుడుగా పని చేస్తున్నాడు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మహేష్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## అడ్డగూడూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన జాయింట్ డైరెక్టర్

అడ్డగూడూర్ డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి) అడ్డగూడూరు మండలం మంగమ్మ గూడెం పరిధిలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం నాడు



జాయింట్ డైరెక్టర్ పి రాజీవ్ స్టేట్ కోఆర్డినేటర్ శిరీష జిఈసిఓ రాధా సందర్శించారు పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు విద్యార్థుల భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి విద్యార్థి తూచా తప్పక పాటించాలని తెలియజేశారు అదేవిధంగా 10 వ తరగతి విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించి ప్రశంసించడం జరిగింది. విద్యార్థినులకు(ఆన్లైన్ క్విజ్) నిర్వహించి విజేతల కు డిక్షనరీ లు బహుమతి గా ఇవ్వటం జరిగింది . 10 వ తరగతి విద్యార్థినులు 10 జి పిఏ సాధించేలా కృషి చేయాలని సూచించటం జరిగింది.పాఠశాలలోని స్టోర్ రూమ్ వంటగదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయటం జరిగింది. కార్యక్రమంలో అడ్డగూడూరు మండల విద్యాధికారి సబిత మోత్కూర్ మండల విద్యాధికారి గోపాల్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొనడం జరిగింది.

# మండలంలో పర్యటించిన కేంద్ర బృందం

మఠంపల్లి డిసెంబర్ 4 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల కేంద్రంలోని చెరువు వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం ఏ.ప్రదీప్ కుమార్



నేతృత్వంలో బుధవారం సందర్శించారు.మండలంలోని చౌటపల్లి,మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను,చెరువులను,రోడ్లను బృందం పరిశీలించారు.చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు,మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు.వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సభ్యులకు వివరించారు.చౌటపల్లి మఠంపల్లి చెరువులు తెగిపోవడం వలన భారీ పంట నష్టం సంభవించిందని సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు.సెప్టెంబర్ లలో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు,ఇరిగేషన్ ట్యాంకులు,నీట మునిగిన గృహాల గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు,ప్రాణా నష్టం,ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బృందానికి వివరించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్,



పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, అగ్రికల్చర్,హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు.పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు.నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్ కనుగొ చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య చీఫ్ సైంటిస్ట్ కె విజయకుమార్ ఈఎన్సీ ఇరిగేషన్ షేక్ ఇమామ్ పంచాయతీరాజ్ ఎస్ఎం సుభాని అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రచన అర్బన్ సెక్టార్ సభ్యులు శాఖల వారీగా మండలంలో పర్యటించారు.ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య,ఆర్డిఓ హుజూర్నగర్ శ్రీనివాసులు,ఇరిగేషన్ డి ఈ రామకిషోర్,ఆర్ అండ్ బి డిఈ పవన్ తాసిల్దార్ మంగ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## భగవద్గిత పఠనమే అన్ని సమస్యలకు పరిష్కార మార్గం:గట్టు వేణుగోపాల్ స్వామి

ఆలేరు, డిసెంబర్04(ప్రజాజ్యోతి):

భగవద్గీత అన్ని సమస్యలకు పరిష్కార మార్గమని,ప్రతి వ్యక్తి భగవద్గీత పఠనం



చేసి తరించాలని శారాజీ పేట భగవద్గీత స్తూప స్థాపకులు, చినజీయరు స్వామి శిష్యులు గట్టు వేణుగోపాల స్వామి అన్నారు. గీతా జయంతి సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో నిర్వహించిన భగవద్గీత పఠన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవంలో వేణుగోపాల్ స్వామి పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద వంటి మహానుభావులు భగవద్గీత నుండి స్ఫూర్తిని పొందారని అన్నారు.విద్యార్థులు పఠించగలిగే నారాయణాస్త్రం శ్లోక మాలికను విద్యార్థులకు వివరించారు.అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రదానంచేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండిరాజుల శంకర్ మాట్లాడుతూ భగవద్గీతను విద్యార్థులు చదివితే వారిలో ధైర్యాన్ని నింపుతుందని, విద్యార్థులు ఉత్తమ పౌరులుగా



రూపొందుతారని అన్నారు. ఎంతో విలువైన సందేశమును అందించిన వేణుగోపాల స్వామి, నర్మద దంపతులకు ధన్యవాదాలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్దులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

